కొడకండ్లలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోవద్దు

- బ్లాక్‌మెయిలర్ మల్లన్నను ఓడించాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి/కొడకండ్ల, మే 22 : గత అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కాని హామీ లిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ఏ ఒక్క హామీని అమలు చేయ లేదని, ఈ నేపథ్యంలో మరోసారి ఆ పార్టీకి ఓటేసి మోసపోవద్దని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బుధవారం పాలకుర్తి, కొడకండ్ల మండల కేంద్రాల్లో నిర్వహించిన పట్టభద్రుల విస్తృత స్థాయి సమావేశాల్లో ఎర్రబెల్లి మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి బరిలో నిలిచిన రాకేశ్‌రెడ్డి ఉన్నత విద్యావంతుడే గాక ప్రజల సమస్యలపై పోరాడే నాయకు డని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ మోస పూరిత మాటలు విని అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటేసిన ప్రజలకు ఐదు నెలల పాలనలో ఆ పార్టీ నిజస్వరూపం కనిపిస్తు న్నదన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానా నికి కాంగ్రెస్ నుంచి బ్లాక్‌మెయిలర్ చింత పండు నవీన్ అలియాస్ మల్లన్న బరిలో నిలిచారని ఆయన తెలిపారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని తాను ప్రశ్నించే గొంతుకని చెబుతున్న మల్లన్న పూటకో పార్టీ మార్చే నాయకుడన్నారు. ఈ ఎన్నికల్లో రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎర్రబెల్లి కోరారు. గురు వారం తొర్రూరులో జరిగే నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి పట్టభద్రులు తరలిరావాలని పిలుపునిచ్చారు. పాలకు ర్తిలో నిర్వహించిన సమావేశంలో నియో జకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర సింహారావు, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, మం డల అధ్యక్షుడు పస్నూరి నవీన్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, మండల ప్రధాన కార్యదర్శి మాచెర్ల ఎల్లయ్య, ఇమ్మడి ప్రకాశ్, గిరగాని సమ్మయ్య పాల్గొన్నారు. కొడకండ్లలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, మార్కెట్ చైర్మన్ పేరం రాము, మండల ఎన్నికల ఇన్‌చార్జి జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు, ఎంపీపీ ధరావత్ జ్యోతి, మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు దీకొండ వెంక టేశ్వర్‌రావు, గ్రామాల ఇన్‌చార్జిలు కైరోజు సత్యనారాయణ, ఎండీ హనీఫ్, మసురం వెంకటనారాయణ, బాకీ ప్రేమ్‌కుమార్, చెంచు రాజిరెడ్డి, దేశగాని సతీశ్, కుంచం హరీశ్, నాయకులు షన్ను, బాబర్, మంగ్యా, లింగయ్య, వీరసోములు, శోభన్, శ్రీను, రణధీర్ పాల్గొన్నారు.

# కార్యకర్తల శ్రేయస్సే బీఆర్ఎస్ ధ్యేయం

**మాజీ మంత్రి ఎర్రబెల్లి**

వరలక్ష్మికి బీమా చెక్కును అందిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి, మే 22 : కార్యక ర్తల శ్రేయస్సే బీఆర్ఎస్ ధ్యేయ మని, ఆపద సమయంలో పార్టీ నుంచి అండగా ఉంటామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని దర్దేపల్లికి చెందిన బీఆర్ఎస్ సీని యర్ నాయకుడు గిరగాని యాకయ్య ఇటీ వల ప్రమాదవశా త్తు మృతి చెందాడు. ఈ నేపథ్యంలో పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మృతుడి సతీమణి వరల క్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో పాల కుర్తి నియోజవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల ఇన్‌చార్జి పల్లా సుం దరాంరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, దర్దే పల్లి మాజీ సర్పంచ్ ఇమ్మ డి ప్రకాశ్, నాయకులు గిరిగాని సమ్మయ్యగౌడ్, మాచర్ల ఎల్లయ్య పాల్గొన్నారు.

# 14మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

చిల్పూరు, మే 22 : మండలంలోని రాజవరం శివారులోని ఓ రిసార్ట్‌లో బుధవారం రాత్రి 14మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు. నిందితుల్లో ఎండీ ఖాజామొయినోద్దీన్, పెండ్యాల రాము, గద్దల రమేశ్, సుక్రుపాషా, గాంధారి రాజు, పందిళ్ల రాజు, చిరంజీవి, శీల రమేశ్, పల్లెం రాజేశ్, పాగాల వెంకట్‌రెడ్డి, ఉడుత అశోక్, రాజ్‌కుమార్, మారబోయిన ధనుంజయ, కన్నబోయిన శ్రీశైలం ఉన్నార ని తెలిపారు. శ్రీరాం శివాజీ పరారీలో ఉన్నట్లు వివరించారు. నిందితుల వద్ద నుంచి రూ.1,14,570 నగదు, కారు, మూడు బైక్‌లు, 12సెల్‌ఫోన్లు సీజ్ చేశామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★డయాలసిస్ టెక్నిషియన్స్, OT- టెక్నీషియన్స్, ఫార్మసీ బాయ్స్ మరియు GNM నర్సులు అనుభవం గలవారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm.
NTW-0383

WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722

CHANGE OF NAME
★I, GOGILKAR KALYANI (Old Name) R/o H.No.12-3-67, Yellamma Bazar, Matwada, Warangal District-506 002. I have changed my Name as AREMAN KALYANI (New Name).
NTW-000

శుభవార్త
★18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికి జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం కలదు. ఆసక్తి గలవారు వెంటనే సంప్ర॥ సెల్: 90599 62194.
NTK-311374

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

చిల్పూరు : వెంకటేశ్వరపల్లెలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జఫర్‌గఢ్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


జనగామ రూరల్ : చౌడారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలి
- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

జఫర్‌గఢ్, మే 22 : పెద్దల సభలో ప్రజా సమస్యలపై మాట్లాడాలంటే ఇంటి పార్టీకి చెందిన బీఆర్ఎస్ అభ్యర్థి ఏను గుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మద్దతుగా మండల కేంద్రంలో నిర్వ హించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు, 420హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చ లేదన్నారు. రైతుబంధు, రైతుబీమా పథకాలను సక్రమంగా అమలు చేయడంలేదని, ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బ్లాక్ మెయిలర్ చింతపండు నవీన్ అలియాస్ మల్లన్న పోటీ చేస్తు న్నందున చిత్తుగా ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకే శ్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే తాటి కొండ రాజయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యలపై పెద్దల సభలో మాట్లాడాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రె డ్డిని గెలిపించాలని పట్టభద్రులను కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్‌రెడ్డి, హిమ్మత్‌నగర్ ఎంపీటీసీ యార నీలమ్మ, నాయకులు యార సోమిరెడ్డి, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి నరేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

**నర్మెటలో..**

నర్మెట : వరంగల్-నల్లగొండ-ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలి పించాలని నాయకులు కోరారు. బుధవారం మండలంలోని గండిరామవరంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గద్దల నర్సింగరావు మాట్లాడుతూ ఉద్యమ నేత కేసీఆర్ సార


నర్మెట : గండిరామవరంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

థ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిం దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజాసమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. పెద్దల సభలో సమస్యలపై మాట్లాడాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నర్మెట, తరిగొప్పుల మండ లాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, ఉపా ధ్యక్షుడు బావండ్లపల్లి రాజు, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గద్దల విజయ్‌కుమార్, గ్రామ అధ్యక్షుడు జినుక రవీందర్, మాజీ సర్పంచ్ జాల శ్వేతాకిషన్, నాయకులు గద్దల కిరణ్, బెల్లి కనకయ్య, గద్దల భాస్కర్, బొడిక సంపత్ పాల్గొన్నారు.

**చిల్పూరులో..**

చిల్పూరు : పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పట్టం కట్టి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని స్టేషన్‌ఘ న్‌పూర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ తాటి కొండ రాజయ్య, సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని వెంకటేశ్వరపల్లెలో మాజీ సర్పంచ్ తోకల దివాకర్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో వారు మాట్లా డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రె డ్డిని గెలిపించాలని ఆయన పట్టభద్రులను కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి, జిల్లా యూత్ నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, చిల్పూరు 4వ క్లస్టర్ ఇన్ చార్జి మాలోత్ రమేశనాయక్, మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, యూత్ మండల అధ్యక్షుడు నారగోని రవి చంద్ర, మార్కెట్ మాజీ డైరెక్టర్ బత్తుల రాజన్‌బాబు, రంగు హరీశ్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రవీణ్‌కుమార్, పార్టీ గ్రామ అధ్యక్షుడు గాలి ప్రవీణ్, నాయకులు వెంకన్న, బత్తిని శ్రీని వాస్, పిట్టల మహేందర్, నారగోని రాజుగౌడ్, లోడెం రవీం దర్, గుల్ల ప్రకాశ్, మంతెన రాజు, ఎడ్ల శ్రీనివాస్, రాజేశ్, అరూరి రవిచందర్, ఎడ్ల మహిపాల్ పాల్గొన్నారు.

**తరిగొప్పలలో..**

తరిగొప్పుల : ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశవాద కాంగ్రె స్‌ను ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలి పించాలని పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యక ర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మండల అధికార ప్రతినిధి చిలివేరు లింగం, నాయ కులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, దామెర ప్రభుదాస్, చెన్నూరి సంజీవ, వంగ రామరాజు, భూస యాదగిరి, అంకం రాజారాం, నేతుల సత్తయ్య పాల్గొన్నారు.

**దేవరుప్పలలో..**

దేవరుప్పుల : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ నేతృత్వంలో గ్రామ అధ్యక్షుడు లొడంగి వెంకన్నతో పాటు పలువురు దేవ రుప్పుల, కొత్తవాడ, బస్టాండ్ ఏరియాల్లో పట్టభద్రులను కలిసి ప్రచారం చేశారు.

**జనగామ రూరల్‌లో..**

జనగామ రూరల్ : పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఏనుగుల రాకే శ్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సలేంద్ర కొమురయ్య యాదవ్ పట్టభద్రులను కోరారు. బుధవారం మండలంలోని చౌడారంలో బీఆర్ఎస్ శ్రేణులతో ఎన్నికల ప్రచారం చేశారు. ఉన్నత చదువులున్న రాకేశ్‌రెడ్డిని ఎమ్మె ల్సీగా ఎన్నుకుంటే ప్రజా సమస్యలపై పెద్దల సభలో మాట్లా డుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముక్క రాజయ్య, నాయకులు షేక్ లకుమ్, చెరుకూరి రాములు, మారగోని రమేశ్‌గౌడ్, కాసాని రాములు, యాసా రపు ప్రవీణ్, యుగేందర్ పాల్గొన్నారు.

## రాకేశ్‌రెడ్డిని పెద్దల సభకు పంపాలి

**బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి**

దేవరుప్పుల : పెద్దల సభ శాసనమండలికి ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారిని పంపిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తొర్రూరు మండల కేంద్రంలోని పీఎస్ఆర్

సమావేశంలో మాట్లాడుతున్న పల్లా సుందరరాంరెడ్డి

స్కూల్ ఆవరణలో నిర్వహించే పాలకుర్తి నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ఉంటుందన్నారు. దీనికి మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. దీనికి అన్ని మండలాల నుంచి పట్టభద్రులైన ఓటర్లు హాజరై సంఘీభావం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జిలు, వేములవాడ కౌన్సిలర్లు విజయ్, చందు, నాయకులు కారుపోతుల భిక్షపతి, కొల్లూరు సోమయ్య, చింత రవి, కుతాటి నర్సింహులు, కిష్టయ్య, పరుశరాములు, చింత సోమయ్య, తీగల సత్తయ్య, వంగ అర్జున్, తాటిపల్లి మహేశ్, హనుమంతు, రవి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న రూపాచైతన్య

## చిన్నారుల హాజరు శాతం పెంచాలి

బచ్చన్నపేట, మే 22 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల హాజరు శాతం పెంచాలని కొడవటూరు పంచాయతీ కార్యదర్శి బృంగి రూపాచైతన్య సూచించారు. బుధవారం మండలంలోని కొడవటూరు, ఆలింపూర్, బండ నాగారం గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలన్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందు పర్చా లన్నారు. పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, భరత్, అంగన్‌వాడీ టీచర్లు సుంకోజు రజిత, ప్రేమలక్ష్మి , వినోద, విజయ, రమాదేవి పాల్గొన్నారు.

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

## ఘనంగా లక్ష్మీనరసింహుడి కల్యాణం

లింగాలఘనపురం, మే 22 : లింగాలఘనపురం, బండ్లగూడెం గ్రామాల మధ్యనున్న బండ్లగుట్టపై స్వయంభుగా వెలసిన లక్ష్మీనరసింహుడి కల్యాణం బుధవారం ఘనంగా జరిగింది. బుధవారం ఉత్సవమూర్తులను గ్రామంలో ఊరేగించిన అనంతరం రథయాత్ర చేపట్టారు. మహిళలు మంగళహారతు లతో స్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు. మరో ట్రాక్టర్‌లో లింగా లఘనపురానికి చెందిన చేనేత కార్మికులు మగ్గాన్ని ఏర్పాటు చేసి వస్త్రాలను తయారు చేసి స్వామివారికి సమర్పించారు. లింగాలఘనపురం, బండ్ల గూడెం, కొత్తపెల్లి, గుమ్మడవెల్లి, నాగారం గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ అధికారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

జనగామ చౌరస్తా, మే 22 : జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి (డీటీడ బ్ల్యూవో) ప్రేమకళ అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలని కోరుతూ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు అందజేసినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం తెలిపారు. వసతి గృహాల వార్డెన్లకు విధుల కేటా యింపుతో పాటు ఉపాధ్యాయుల బదిలీల్లో ప్రేమ కళ అక్రమాలకు పాల్ప డ్డారని ఆయన ఆరోపించారు. డీటీడబ్ల్యువోపై కలెక్టర్ విచారణ జరిపించి, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రతి ఊరును పరిశుభ్రంగా ఉంచాలి : ఎంపీడీవో

బచ్చన్నపేట, మే 22 : మండలంలోని ప్రతి ఊరును పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీ డీవో రఘురామకృష్ణ సూచించారు. బుధ వారం మండలంలోని బండనాగారాన్ని సంద ర్శించి పల్లెప్రగతి పనులు పరిశీలించారు. శ్మశా నవాటిక, క్రీడాప్రాంగణం, నర్సరీ, డంపింగ్ యార్డు, పల్లెప్రకృతి వనాలను పరిశీలించి మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ప్రతి వీధిలో చెత్త లేకుండా చేయాలన్నారు. హరితహారంలో నాటిన మొక్కలు ఎండిపోకుండా ప్రతి రోజు ట్యాంకర్ ద్వారా నీళ్లు పట్టాలన్నారు. పైపులై న్లలో లీకేజీలను అరికట్టి తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి భరత్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ సుంకోజు రజిత ఉన్నారు.

# 24నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

సమావేశంలో మాట్లాడుతున్న డీఐఈవో ఆంజనేయరాజు

జనగామ చౌరస్తా, మే 22 : ఇంటర్మీ డియట్ సప్లమెంటరీ థియరీ పరీక్షలు ఈ నెల 24 నుంచి జూన్ 1వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఇంటర్ విద్య అధికారి (డీఐఈవో) కే ఆంజనేయరాజు తెలి పారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఇంటర్ విద్య కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఫస్టియర్ విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండ్ ఇయర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఫస్టియర్ విద్యార్థులు 2,384 మంది హాజరవుతుండగా, ఇందులో జనరల్ విభాగం 1,879, ఒకేషనల్ 505 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. సెకండ్ ఇయర్ విద్యా ర్థులు 1,606 హాజరువుతుండగా, వీరిలో జనరల్ విభాగం 1,230, ఒకేషనల్ 376 మంది ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని 11 పరీక్ష కేంద్రాల్లో సప్లమెంటరీ పరీక్షలు జరుగు తాయని ఆయన వివరించారు. పరీక్షల నిర్వ హణకు 11 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 11 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇద్దరు అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, ఒక కస్టో డియన్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, 1 సిట్టింగ్ స్క్వాడ్ బృందాన్ని నియమించినట్లు డీఐఈవో ఆంజనేయరాజు తెలిపారు. వచ్చే నెల 4వ తేదీ నుంచి 8 వరకు జిల్లాలో ఇంటర్ సప్లమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

పాలకుర్తి, మే 22: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశా లల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను సంద ర్శించారు. మండలంలో ఎంపిక చేసిన 29 పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివ రాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. జూన్ 1 వరకు పనులు పూర్తి చేయాలన్నా రు. డీఆర్డీవో మొగిలప్ప, డీఈవో రాము, మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, ఏఈలు ఉన్నారు.

## ముగ్గురిపై కేసు నమోదు

జనగామ చౌరస్తా, మే 22 : జనగామ పట్టణంలోని కుర్మవాడకు చెందిన కనికరం రాజుకు, బాణాపురం ఇందిరమ్మ కాలనీలో వేరొకరికి చెంది న ప్లాట్‌ను అక్రమంగా విక్ర యించి, రిజిస్ట్రేషన్ చేయించిన పట్టూరి శ్రీని వాస్, దేవరాయ నాగరాజు, ఆకుల రేణుకపై బుధవారం కేసు నమోదు చేసినట్లు సీఐ ఎల్ రఘుపతిరెడ్డి తెలిపారు. బాధితుడు రాజుకు విక్రయించిన నకిలీ ప్లాటును ఇటీవల చదును చేయిస్తుండగా పట్టాదారు వచ్చి పనులు అడ్డుకున్నారని తెలిపారు. బాధితుడు రాజు తనకు న్యాయం చేయాలని పోలీసు లను ఆశ్రయించినట్లు సీఐ పేర్కొన్నారు.

# క్వారీ పనులు చేపడితే ఊరుకోం

- కాంట్రాక్టర్ కేసులు పెడితే భయపడం
- బీఆర్ఎస్ నాయకుల స్పష్టీకరణ

కోర్టు నోటీసులను చూపుతున్న కడవెండి వాసులు

దేవరుప్పుల, మే 22 : మండలంలోని దేవునిగుట్ట ప్రభుత్వ భూమిలో క్వారీ పనులకు అనుమతులు తెచ్చు కున్న కాంట్రాక్టర్ కడవెండి వాసులపై కేసులు పెడితే భయపడేది లేదని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేవుని గుట్టపై క్వారీ పనులకు అనుమ తులు తెచ్చుకున్న కాంట్రాక్టర్ మొగిలి ఇప్పటికే జనగామ కోర్టులో కడవెండికి చెందిన 16మందిపై కేసులు పెట్టా రని తెలిపారు. తాజాగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయా కర్‌రావుతోపాటు మండల నాయకులు సుందరరాంరెడ్డి, కడవెండి వాసులు 14మందిపై హైకోర్టులో కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారని బీఆర్ ఎస్ కడవెండి గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్ తెలి పారు. కేసులకు భయపడేది లేదని, ఈ ప్రాంతానికి విఘాతం కలిగించే క్వారీ పనులు కొనసాగనివ్వమని స్పష్టం చేశారు. క్వారీ వల్ల వానకొండయ్య గుట్టతో పాటు, ధర్మాపురంలోని ఆరు గిరిజన తండాలు, మాధా పురంలోని నాలుగు తండాలకు హాని జరుగుతుంద న్నారు. శతాబ్దాల క్రితమే వానకొండయ్య గుట్టపై లక్ష్మీ నర్సింహస్వామి కొలువుతీరడంతో గిరిజనుల ఇలవే ల్పుగా పూజలు అందుకుంటున్నాని తెలిపారు. బీఆర్ ఎస్ పాలనలో మాజీ మంత్రి ఎర్రబెల్లి ఈ గుట్టపైకి రోడ్డు సౌకర్యం, అభివృద్ధి పనులకు రూ.2కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. క్వారీ పనులు చేపడితే వానకొం డయ్య గుట్ట ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో క